దానవీర కర్ణుడు

అద్దంకి శ్రీదేవి

కర్ణుడు లతామండపంలో నిల్చుని ఒక చేతిని అతివయ్యారంగా నడుంమీదా, మరొకచెయ్యి స్తంభానికి ఆనించివున్నాడు. మధ్య మధ్య కళ్లుమూస్తూ, తెరుస్తూ ఆలోచిస్తున్నాడు. నిజంగా నేను కుంతి కుమారుణ్ణేనా? లేక రాధ కుమారుణ్ణా? ఆ పరమాత్మ మాయలన్నీ ఎవరికేం తెలుస్తాయి? ఒక నిట్టూర్పు విడిచాడు.

"మహారాజా, బ్రాహ్మణు డెవరో వచ్చి ద్వారం దగ్గర నిలబడి వున్నారు. వారు మీ దర్శనాన్ని కోరుతున్నారు" అన్నాడు వినయంగా ప్రతీహారి.

కర్ణుని ముఖంమీద చిరునవ్వు నృత్యం చేసింది. అంతలోనే ఆ విశాల ఫాలభాగం మీద విషాదరేఖలు లీలగా గోచరించాయి. ఇంతలోనే కన్నుల్లో ఎక్కడలేని మార్దవం. మళ్ళీ ఒక చిన్న చిరునవ్వు నవ్వి "వెళ్లి ఆ మహాత్ముణ్ని లోపలికి తీసుకురా" అని ఆజ్ఞాపించాడు.

ఆ చిరునవ్వుకు కారణం, ఆ విషాద రేఖలకి కారణం ఏమిటో ఆయనకే తెలియాలి. "అదృష్టం అంటే నాదేగదా. ఆ మహాత్మునికి కూర్చునేందుకు ఈ రత్న ఖచిత సింహాసనం చాలుననుకుంటాను. ఆ మహామహుండి పాదాలు శుద్ధిచేసేందుకు ఈ బంగరు పళ్ళెరము చాలనుకుంటాను." అని పరిపరి విధాల ఆలోచిస్తున్నాడు.

కొద్దిసేపటిలోనే కర్ణుడు కూర్చున్న స్థలం దగ్గరికి ఒక బ్రాహ్మణుడు వచ్చి నిలుచుండిపోయాడు. అయన పొడగరి కాదు; నేత్రాలు ఎర్రగా జ్యోతుల్లా ప్రకాశిస్తున్నాయి. వక్షస్థలంమీద తెల్లగా జందెం మెరుస్తూవుంది. మెడలో తులసిమాల, చేతిలో కమండలం ఆ బ్రాహ్మణునికి వింత శోభ నిస్తున్నాయి.

"దయచెయ్యండి. భూమిమీద దేవుని వంటివారు. హితవు కోరువారు. దయచేసి ఈ అల్పాసనముపై కూర్చోండి," అని వినయంగా చేతులుజోడించాడు, కర్ణుడు.

"కర్ణా, శుభమగుగాక ; ఏమి నీమాటల తీరు. ఏమి నీ దీటు."

"స్వామీ ! ఏమి మీ ఆజ్ఞ ?"

"రాజా ! ముందర నీవు నేనేది అడిగితే అది ఇస్తానని ప్రతిజ్ఞ చెయ్యి."

"బ్రాహ్మణోత్తమా! నేను మధ్యాహ్నం దాకా జపం చేస్తానని తెలియదా? ఈమధ్యలో ఏ బ్రాహ్మణుడొచ్చి ఏది అడిగినా తప్పక ఇస్తాను."

"రాజా! నీవిషయంలో నేను ఇటువంటివే చాలా వినివున్నాను. కాని నేను చాలాదూరంనుంచి వచ్చాను."

"అడగండి. మీకేదికావాలో?"

"కోరికా? ఇట్లాచూడు. ఏమంత పెద్దది కాదు. చాలా చిన్నకోరిక. కానీ ఆ కోరిక తీరుతుందో తీరదోనని భయంగావుంది."

"అయ్యో! కర్ణుడు తన ప్రతిజ్ఞను భంగం చేసుకుంటాడని భయంగా వున్నదా?"

"ఆ, నిజంగా అదే భయం నాకు. నాయనా కర్ణా!"

"మీరు కర్ణుణ్ని గుర్తించలేకపోయారు. వినండి. ఏరోజునయితే కర్ణుడి ప్రతిజ్ఞ భంగం అవుతుందో ఆరోజున సూర్యభగవానుడు పశ్చిమాన్ని వుదయిస్తాడు. ఇప్పుడు అడగండి."

"అడగనా? కానీ నాకు అడగకుండానే వెళ్లిపోవాలనిపిస్తోంది. నువ్వు సుఖంగా వుండు."

"కాదు, కాదు. సంతోషంగా అడగండి. సంకోచం ఏమాత్రంవద్దు మహానుభావా!"

"నాయనా కర్ణా! మంచిది. అడుగుతున్నాను. నీ సహజరక్షణమైన కవచకుండలాల్ని నాకియ్యి." ఇట్లా మాట్లాడుతూవుండంగానే బ్రాహ్మణుని ముఖభంగిమలు తారుమారయి ఒంటినిండా చెమట పట్టింది.

కర్ణుడి ముఖంమీద హాస్యరేఖలు లతల్లా అల్లుకుపోయాయి. శరీరం రోమాంచితమైంది. నేటితో అయితే ఆయన తన జన్మను సార్థకం చేసుకుందామనుకున్నాడో ఆ కవచకుండలాలుతీసి ఆ బ్రాహ్మణ యాచకునికి ఇచ్చేసాడు. కవచకుండలాలను తీయడం మూలకంగా కర్ణుడి శరీరమంతా రక్తపు దారలతో తడిసిపోసాగింది. ఆకాశంలో విహారంచేస్తున్న సూర్యుడిది చూడలేక నల్లటి మేఘంక్రింద దాక్కున్నాడు. లతామండపంలోవున్న పక్షులు అతిదీనంగా విలపించసాగాయి. లతలు పుష్పవృష్టినికురిపించాయి. బ్రాహ్మణుడు అత్యాశ్చర్యంతో కర్ణుణ్ని చూస్తున్నాడు.

"ఈ కవచకుండలాలు తీసికోండి, బ్రాహ్మణోత్తమా! వెనకవైపున నిల్చుంటారేమి? నా ఎదురుగా రండి."

"నా ఆరోగ్యం ఏమీ బాగులేదు రాజా! నన్ను పంపించెయ్యండి. నేను వాంఛించిన వస్తువును పొందాను. ఇప్పుడు నాకేం అక్కరలేదు."

బ్రాహ్మణుడు శెలవుతీసికొని ద్వారం వైపు వెళ్ళసాగాడు. కర్ణుడు బ్రాహ్మణుడు వెళ్ళినంతదూరం చూస్తూనే వున్నాడు. మనస్సులోని భక్తి పొంగగా చేతులు రెండుకలపి హృదయపూర్వకంగా నమస్కరించాడు. ఆ బ్రాహ్మణుడు కొద్దిదూరం వెళ్ళి వెనక్కితిరిగి కర్ణుడికేసి వాత్సల్యపూర్వకంగా చూస్తూ నిల్చున్నాడు.

"భూసురోత్తమా! నిల్చుండిపోయారేమి? ఇంకా ఏమన్నా కావాలా?" అన్నాడు కర్ణుడు.

"ఈ ద్వారం మూసేసివుంది." తన సమాధానం తనకే సమంజసంగా వినిపించలేదు. 'ఇదేమిటి ఇల్లా సమాధానం చెప్పాను' అనుకున్నాడు మనస్సులోనే.

"నేను ఇక్కడనుంచి చూస్తూవున్నాను, ఆ ద్వారం తీసేవుంది. మిమ్మల్ని ఎవరూ అడ్డగించరు. మీరు నిస్సంశయంగా వెళ్లొచ్చు. వెళ్ళండి."

బ్రాహ్మణుడు రెండడుగులు ముందుకేసి మళ్ళీ వెనక్కి తిరిగాడు.

"ఎందుకని ఆగిపోయారు? మీరుసుఖంగా వెళ్ళొచ్చు" అన్నాడు కర్ణుడు—ఎప్పుడూ మొహంమీద తాండవించే చిరునవ్వుతోనే.

"కర్ణా, నా కాళ్లల్లో నడిచేందుకు కూడా శక్తి లేదిప్పుడు" అన్నాడు బ్రాహ్మణుడు అస్పష్టంగా.

"మీరు ఎక్కడికివెడదామన్నా నారథం తయారుగా వున్నది" అన్నాడు మృదువుగా కర్ణుడు.

ఆ కంఠం వసంతకాలంలో క్రొత్తగా చిగిర్చిన లేతమామిడిచెటచిగుళ్లుతిని మత్తెక్కిన కోయిల కంఠం ఎత్తి గానం చేసేటట్లూ, అప్పుడే పూచిన మందారపువ్వులోని మకరందాన్ని గ్రోలి ఆనందంలోవున్న తుమ్మెద ఝుంకారం చేస్తున్నట్లు వినిపించసాగింది ఆ అపరిచిత బ్రాహ్మణుడికి.

కర్ణుడి నోటినుంచి రథం తీసుకురమ్మన్న ఆజ్ఞ పూర్తి కాకమునుపే అక్కడ ఒకరథం హాజరయింది. కాని బ్రాహ్మణుడు నిల్చున్నచోటనే వుండిపోయాడు.

"స్వామీ! ఇప్పుడు రథం తయారయింది, పదండి."

బ్రాహ్మణుడు రథంవైపు వెళ్ళబదులు కర్ణుడువైపు తనకే తెలియకుండానే నడిచాడు. మళ్ళా ఆయన కర్ణుడిదగ్గరకొచ్చి నిలబడిపోయాడు.

"ఏం స్వామీ! ఇంకా ఏమన్నా ఆజ్ఞ వున్నదా" అన్నాడు మృదుస్వరంతో.

"అవును ఒక ఆజ్ఞవున్నది. నువ్వు యేమయినా కోరుకో."

"నాకు మీ ఆశీర్వాదం చాలు. కాని మీరు నా ఎదుటకు రావటంలేదు. అది నా దురదృష్టం అనుకుంటున్నాను" అన్నాడు చిరునవ్వు నవ్వుతూ ప్రస్ఫుటంగా కర్ణుడు.

"కుమారా! దౌర్భాగ్యం నాదే నాయనా. నన్ను నువ్వు గుర్తించలేదు."

"నేను మిమ్మల్ని గుర్తించాను. తండ్రీ! తమరు అర్జునునికి తండ్రి అయిన ఇంద్రులు" అని సాష్టాంగంగా నమస్కారం చేశాడు.

"శే, నాయనా కర్ణా! ఆశ్చర్యమయిన విషయం. నేను ఇంద్రుడినని నీకెల్లా తెల్సు" అన్నాడు భయసంభ్రమాలతో ఇంద్రుడు.

"ఏవిధంగా మీరు అర్జునుని పూజ్య జనకులో అదేవిధంగా సూర్యనారాయణుడు నా జనకుడు. ఎట్లాఅయితే మీరు రాత్రింబగళ్లు అర్జునునిగురించి చింతిస్తూ వుంటారో అట్లాగే నాతండ్రికూడా సర్వదా నన్ను గురించే చింతిస్తూవుంటారు. శీతాకోకచిలుకలు ఎప్పుడూ ఎట్లాఅయితే పువ్వుల్ని విడిచిపెట్టకుండా వుంటాయో అట్లాగే తలిదండ్రులు పిల్లల్ని విడవకుండావుంటారు. మీరు రేపు బ్రాహ్మణవేషంలోవచ్చి నా కవచకుండలాలు దానం ఇమ్మంటారని నా తండ్రి రాత్రే స్వప్నంలో కనబడి చెప్పారు" అన్నాడు విలాసంగా చెయ్యి వూపుతూ కర్ణుడు.

"కుమారా, కర్ణా, ఏంచెపుతున్నావు నువ్వు? నేను ఇంద్రుణ్ణి అని నీకు తెలుసు. ఇవి అర్జునుడికోసం తీసుకెడుతున్నానని నీకు తెలుసా?"

"ఇదంతా నా తండ్రి చెప్పేవున్నారు."

"కాని ఇవి మరి నాకు ఎందుకు ఇచ్చేస్తున్నావు? యుద్ధంలో గెలవాలని లేదా నీకు?"

"లేకేం? వున్నది. కానీ విజయం సంపాదించాలంటే ఈ కవచకుండలాలు మీకిచ్చేందుకు అనంగీకారం చూపాలి. ఆట ఆడినప్పుడు గెలవడం, ఓడడం వుంటుంది. అల్లాగే యుద్ధంలో జయాపజయాలు కూడా వుంటాయి. రెండు పక్షాలవారు గెలవాలన్నా రెండు పక్షాలువారూ ఓడాలన్నా అసంభవం. అటువంటప్పుడు మేం గెలిస్తే మంచిదే. కానీ ఓడినా నేనేమీ విచారపడనక్కరలేదనుకున్నాను. సుఖాలు వచ్చినప్పుడు సంతోషించి దుఃఖాలు వచ్చినప్పుడు విచారపడకూడదు. ఎక్కడయితే పాము వుంటుందో అక్కడ మణిగూడా తప్పకుండా వుంటుంది. అల్లాగే రాత్రింబగళ్ళూ, సుఖదుఃఖాలు, జయాపజయాలు కూడాను. ఇంకొక కారణం ఏమిటంటే, నేను కర్ణుణ్ణి. జపం చేసుకునే సమయంలో ఎవరయినా వచ్చి ఏదయినా అడిగితే ఖాళీ చేతులతో పంపకూడదని నా ప్రతిజ్ఞ. ఈ నా ప్రతిజ్ఞని కలలోగూడా భంగం చేసుకోను."

దేవరాజయిన ఇంద్రుడి స్వరం గద్గదమై పోయింది. ఆశ్చర్యంతో కన్నులు పెద్దవైనాయి. "నాయనా కర్ణా! ఎంతయినా అభినందించతగ్గవాడవోయీ. నేను మొట్టమొదట వచ్చినపుడు నీ ఎదుటకే రాలేకపోయాను. ఎందుకంటావేమో. నీ ఎదుట నిల్చుని నీ తేజస్సు సహించేంత శక్తి నాలో లేదు."

"ఇప్పుడు మీరు సుఖంగా ప్రయాణం సాగించండి. రథం తయారయింది అన్నాడు వినయంగా కర్ణుడు.

"కర్ణా! నాకాళ్లు బాధపెడుతున్నాయో లేక ద్వారం మూసేసివున్నదో తెలియడం లేదు. కుమారా, నా అంతరాంతరాల్లో వున్న ద్వారమయితే తెరుచుకుంది" అన్నాడు ఇంద్రుడు.

"అయితే తండ్రీ మీరెందుకు వెళ్ళడం లేదు"—కర్ణుడు.

మెరయుచు పొంగే
ఈనో
కడుపులోని
అస్వస్థతలను
ఎనిమిది
సెకెండ్లలో
పోగొట్టును!

ఈనో 'ఫ్రూట్ సాల్ట్'

ఆమ్లనిరోధకమైన మెరయుచు పొంగే పానీయము

'ఈనో' మరియు 'ఫ్రూట్ సాల్ట్' అను మాటలు రిజిస్టరు చేయబడిన ట్రేడు మార్కులు

గ్రూప్ లేబొరెటరీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

ఎస్ట్రెలా బ్యాటరీలు లిమిటెడ్.,
బొంబాయి–మద్రాస్–ఢిల్లీ–నాగపూర్–కలకత్తా–కాన్‌పూర్

E-6

దాన వీరకర్ణుడు

ఎట్లా వెళ్ళను చెప్పు కుమారా? ఈ కవచ కుండలాలు తీసుకున్న తరువాత నా మీద ఎంత బరువు వుందో నీకు తెలుసా? ఇతరుల సొమ్మంతా అడిగి తీసుకుపోవటం ఎంత కష్టమైన పని? ఈ రోజు నా హృదయం ఎట్లా వుందో నాకు తెలుసు. పైనున్న ఆ పరమాత్మకి తెలుసు. శత్రుసులెందరు ఎదురయినా చంపే దేవతల రాజయిన ఇంద్రుడు ఇంత అశక్తుడెందు కయాడో ఒక్క అడుగు కూడా ముందుకు ఎందుకు వెయ్యలేకపోతున్నాడో అప్పుడు తెలుస్తుంది," అన్నాడు ఇంద్రుడు.

"స్వామీ తమరు తండ్రితో సమానులు, నన్నల్లా సిగ్గిలచేయటం మీకు తగునా? సిగ్గుపడేట్లు చెయ్యకండి," అన్నాడు తల వంచుకుని కర్ణుడు.

"కర్ణా ఒకమాట అడగాలని వుంది నాకు" అన్నాడు అధికారస్వరంతో ఇంద్రుడు.

"తక్షణం అడగండి తండ్రీ" అన్నాడు కర్ణుడు

ఆ స్వరం ఒక స్త్రీ మృదువైన తన చేతి మునిగోళ్ళతో వీణమీటినట్లు వినబడింది ఇంద్రుడికి. "కవచ కుండలాలు తీసి ఇచ్చే సమయంలో నీకు మనస్సులో ఏమీ సంకోచం కలగలా?"

"సంకోచమా? ఎందుకు? సంకోచం మీకు వుండాలికాని నాకుఎందుకు? తండ్రీ, ఇంద్రుడి లాంటివాడు నా యింటికి యాచనకొస్తాడని చెప్పినప్పుడు నా కెందుకింకా. అది నా భాగ్యంకాని? అన్నాడు గభీర స్వభావుడైన కర్ణుడు.

"కర్ణా నీమాటలు వింటూంటే నాశరీరంలోవున్న రక్తమంతా గడ్డకట్టుకు పోతోంది. ఈ కవచ కుండలాలు లేకపోతే అర్జునుడి ముందు ఆగలేవని తెలియదు నీకు? ఈవిచారాన్ని గూడా నువ్వు లెఖ్ఖ చెయ్యవా?"

"దేవేంద్రా! నేను ఇవ్వాళ అర్జునుడితో యుద్ధం చేశాననుకోండి రణములో అర్జునునికి అపజయం వచ్చిందనుకుందాం. అరునుడు విజయాన్ని చేపట్టేందుకుగాను దేవతల రాజైన ఇంద్రుడు నావంటివాని దగ్గర కవచ కుండలాలు అనే భిక్ష అడగటానికి వచ్చేరు. ఇది అర్జునుడికి అపజయం కాక మరేమిటి? చెప్పండి. మంచిది, మీరు సుఖంగా విజయం చెయ్యండి. అర్జునుడితో చెప్పండి నీకోసం విజయాన్ని తీసుకొచ్చాను. ఇప్పుడు నువ్వు ఏ బాణం వేసినా కర్ణుడిమీద పనిచేస్తుందని.

"కర్ణా నామాట ఒకటి వింటావా"

"ఆజ్ఞ ఇవ్వండి"

"ఆజ్ఞలేదు గీజ్ఞలేదు. నువ్వు ఏదైనా కోరుకో"

(46- వ పేజీ చూడండి)



జియోఫ్రీ మేనర్స్ అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, రిజిస్టర్డ్ వాడకందారు.



ఆంధ్ర పాఠకలోకానికి కవితా పబ్లికేషన్సువారి

నూతన కానుకలు

నవలలు:

1. నరుడు: బాపిరాజు 2/-
2. జాజిమల్లి: బాపిరాజు 2/-
3. మధురక్షణాలు: 'మూస్సు' 1-75
4. ప్రణయకలహం 'మునిమాణిక్యం' 1/-

పిల్లల నవల:

1. చిలుకప్ప: పాలంకి 1/-
2. మత్స్యకన్యలు: కె. సభా 1/-

పై పుస్తకాలు ఒకేసారి తెప్పించుకొనువారికి పోస్టేజి ఉచితం వి.పి. పద్ధతి లేదు. పుస్తకం ఖరీదు M. O. చేయండి. వర్తకులకు మంచి కమీషన్.

వివరములకు: కవితా పబ్లికేషన్స్, బిసెంటురోడ్-విజయవాడ-2.

దానవీర కర్ణుడు

(12-వ పేజీ తరువాయి)

"నాకు మీ ఆశీర్వాదం చాలు. ఇంకేమీ అక్కరలేదు. పెద్దల ఆశీస్సులే చిన్నల్ని వెంటాడి రక్షిస్తాయి."

"కాదు కాదు. ఇది కాకుండా ఇంకా ఏమయినా కోరుకో."

"మీదగ్గర నుంచి కోరుకునేందుకు నాకు మనస్సు ఒప్పటంలేదు తండ్రీ! పెద్దల ఆస్తి చిన్నలకి రాక ఏమవుతుంది?"

"కానీ, నన్నేమీ కోరుకోకపోతే నేను ఇక్కడినుంచి వెళ్ళలేను. ఇక్కడ నన్నెవరు ఆపుతున్నారో నాకే తెలియకుండా వుంది. నేనిక్కడి నుంచి ఒక్క అడుగు కూడా ముందుకు వెయ్యలేకుండావున్నాను. మనస్సులో ఏదో పరిపరి విధాలయిన ఆలోచనలు పీకుతున్నాయి. నువ్వు ఏదయినా సరే కోరుకో" అన్నాడు విచారంగా ఇంద్రుడు.

"అట్లా వుంటే, మీరు ఏది ఇవ్వదలచుకున్నారో అదే ఇవ్వండి."

"కాదు, కాదు, అట్లా కాదు. నువ్వు నీ అంతట అడుగు. అప్పుడే నాకు శాంతి లభిస్తుంది."

"అయితే అమోఘశక్తి అనే అస్త్రం మీ దగ్గర వున్నదిట. అదే నాకు ఇప్పించండి సూర్యభగవానుని ఆజ్ఞ కూడా అదే."

"కర్ణా మంచిది. ఇదిగో అమోఘశక్తి నువ్వు ఉచితమైన వస్తువునే కోరావు. ఈ అమోఘశక్తి ఎవళ్లమీద ఉపయోగిస్తావో వాళ్లు తక్షణం చనిపోతారు. కాని నీవు యిది ఒక్కమారే ప్రయోగించగలవు అని చెప్పి తన అమోఘశక్తిని కర్ణుడికిచ్చాడు.

"కుమారా! ఇప్పుడు కవచకుండలాల బరువు కొంచంతగ్గింది. నేనిప్పుడు వెళ్ళగలను. నేను నీ కవచకుండలాలు తీసుకున్నానన్న విచారమే ఇప్పటిదాకా నన్ను బాధించింది. కాని వాటి బదులుగా నేను నీకు ఏదో కొంచమయినా ఇవ్వగలిగాను. అందుకని నా మనస్సు శాంతి పొందింది. ఈ అమోఘశక్తిని నువ్వు అర్జునుడిమీద ఒక్కడిమీదే వెయ్యగలవు. ఎవరి మీదయినా సరే కేవలం ఒక్కమారే ఇది తన ప్రభావం కనబరుస్తుంది. ఇక వెడుతున్నాను. పరమాత్ముడు శుభం చేకూరుస్తాడు" అని ఇంద్రుడు దేవలోకం వెళ్లిపోయాడు.

కర్ణుడు నిల్చున్నచోటునే వుండి సూర్యునికేసి తిరిగి చేతులు జోడించి భక్తితో కళ్లు మూసుకున్నాడు.

సూర్యుడు కర్ణుణ్ణి సగర్వంగా చూస్తూ ఆశీర్వదించాడు. ★

[హిందీ నుంచి స్వేచ్ఛానువాదం]